# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 293 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.11.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్థప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## డి ఎస్ సి -2008 అభ్యర్థులకు రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడం పై హైకోర్టు ఆగ్రహం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

డి ఎస్ సి -2008 అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఉత్తర్వులు ఇవ్వండి అంటూ రేవంత్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం ఈనెల 3 న రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడం పై హైకోర్టు ఆగ్రహం ఈనెల 17 లోపు 1382 మంది డీ.ఎస్. సి -2008 అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశాలు నియామక ఉత్తర్వుల ప్రక్రియ ప్రారంభమైందన్న అడ్వకేట్ జనరల్ సంతృప్తి చెందని హైకోర్టు ధర్మాసనం. విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం

## మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్.. తన పదవికి ఈరోజు రాజీనామా చేశారు. ఆదివారం తన రాజీనామా లేఖను ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాకు ఆయన అందజేశారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం బీరెన్ సింగ్ సమావేశమయ్యారు. అనంతరం బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా మణిపూర్ లో అల్లర్లు జరుగుతోన్నా యి. దీంతో సీఎం బీరెన్ సింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి, రాజీనామా చేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది.

## అన్నక్యాంటీన్‌కు రూ.5 లక్షల విరాళం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

అన్నక్యాంటీన్‌కు రూ.5 లక్షల విరాళం అందించిన విజయవాడ కానూరుకు చెందిన శ్రీ గుమ్మడి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబును కలిసి విరాళం చెక్కు అందజేత


## నేటి నుంచి ప్రధాని మోదీ విదేశీ పర్యటన



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

నేడు, రేపు ఫ్రాన్స్‌లో ప్రధాని మోదీ పర్యటన ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి. ఏఐ సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోదీ ఫ్రాన్స్‌లో థర్మో న్యూక్లియర్ రియాక్టర్ సందర్శన ఫ్రాన్స్ పర్యటన అనంతరం అమెరికాకు మోదీ 12, 13 తేదీల్లో అమెరికాలో మోదీ పర్యటన ట్రంప్ ఆహ్వానం మేరకు అమెరికాకు ప్రధాని మోదీ

## మహాకుంభమేళ కు పోటెత్తిన భక్తజనం భారీగా ట్రాఫిక్ జామ్!




**యూపీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

మహాకుంభమేళా జరుగుతున్న ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తుతుంటంతో ప్రయాగ్‌రాజ్ చేరుకునే అన్ని రోడ్డు మార్గాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. 25 కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్థంభించిపోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రయాగ్‌రాజ్‌కు దారి తీసే వారణాసి, లక్నో, కాన్పూర్, రేవా మార్గాలన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రయాగ్‌రాజ్‌కు దారితీసే ఏడు ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్‌ను 20 కిలోమీటర్ల ముందే నిలిపివేస్తున్నారు. దీంతో పుణ్యస్నానాలాచరించే సంగమ ప్రాంతానికి వెళ్లేందుకు భక్తులు కనీసం 20 కిలోమీటర్లు నడవాల్సి వస్తోందని తెలిసింది. రద్దీని నియంత్రించేందుకు అధికారులు మధ్యప్రదేశ్‌లోనే వాహనాలను నిలిపివేస్తున్నారు. కనీసం 50 వేల వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. 48 గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయామని భక్తులు చెబుతున్నారు. ట్రాఫిక్‌లో చిక్కుకున్న వారి కోసం అధికారులు తాగునీరు, ఆహారంతో పాటు తాత్కాలిక వసతి ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 14 వరకు ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను మూసివేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ పై దాడి దురదృష్టకరం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

ఒక వ్యక్తిపై కాదు ధర్మ పరిరక్షణపై దాడిగా భావించాలి చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ ,పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. దురదృష్టకరమైన ఘటన ఇది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలి. కొన్ని దశాబ్దాలుగా శ్రీ రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్ళిన ఒక మూక శ్రీ రంగరాజన్ పై దాడి చేయడం వెనక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి. సనాతన ధర్మ పరిరక్షణ కోసం పలు విలువైన సూచనలను శ్రీ రంగరాజన్ నాకు అందించారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియచేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. ఆయనపై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్ళి శ్రీ రంగరాజన్ ని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇవ్వాలని జనసేన పార్టీ





తెలంగాణ విభాగానికి దిశానిర్దేశం చేశాను. (పవన్ కళ్యాణ్) ఉప ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు, జనసేన

## ప్రయాగ్ రాజ్ లో పుణ్యస్నానం ఆచరించిన రాష్ట్రపతి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. త్రివేణి సంగమం దగ్గర పవిత్ర స్నానం ఆచరించా రు. అనంతరం ప్రార్థనలు చేశారు. అంతకముందు ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి యూపీకి చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని రాష్ట్రపతి పుణ్య స్నానం ఆచరించారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. మహా కుంభమే ళాకు భక్తులు పోటెత్తుతు న్నారు. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు పుణ్యస్నా నాలు ఆచరించారు. దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు.



ఇప్పటికే ఆయా దేశాల దౌత్యవేత్తలు వచ్చి పుణ్యస్నానాలు చేసి వెళ్లారు. ఇక భక్తుల కోసం యూపీ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

## మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో 300 కి.మీ.మేర ట్రాఫిక్ జామ్?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

మహాకుంభమేళాకు భక్తుల రద్దీ అంతకంతకూ పెరుగు తూనే ఉంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగా రాజ్‌కు రోజురోజుకు భక్తులు పోటెత్తుతున్నారు. కుంభామేళా మొదలై 28 రోజులు అవుతున్నా ఇప్పటికీ రద్దీ తగ్గడం లేదు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఈరోజు మధ్యాహ్న వరకు 1.42 కోట్లకు పైగా భక్తులు గంగా, సంగమంలో స్నానమాచరిం చారు. ఇప్పటివరకు 42 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు చేరుకున్నారు. కోట్లాది మంది భక్తులు ప్రయాగ్ రాజ్‌కు తరలివస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రోడ్డు మార్గాలన్నీ వాహ నాలతో నిండిపోయాయి. ముఖ్యంగా ప్రయాగ్‌రాజ్ వైపు సుమారు 200 కిలోమీటర్ల నుంచి 300 కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ అయింది. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గా ల్లో భారీ రద్దీ కారణంగా, అనేక మంది భక్తులు 11 గంటలకు పైగా ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకున్నారు.ల మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. కట్ని, మైహార్, రేవా అంతటా రోడ్లు మూసుకుపోయాయి. వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను నియంత్రించడానికి పోలీసులు ప్రయాగ్‌రాజ్ అధికారులతో కలిసి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ట్రాఫిక్ రద్దీని నియంత్రిం చేందుకు మధ్యప్రదేశ్‌లోనే వేలాది వాహనాలను పోలీసులు నిలిపివేస్తు న్నారు. అయినప్పటికీ




వాహనాల రద్దీ ఆగడం లేదు. ఎక్కడ చూసినా వాహనాలే.. రోడ్లన్నీ వాహ నాలతోనే నిండిపోయాయి. ఒక్కమాటలో చెప్పాలంటే.. ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్‌గా చెప్పవచ్చు

## ఫిబ్రవరి 12 వరకు వారణాసిలోకి వాహనాల ప్రవేశం నిషేధం

**వారణాసి హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10**

వారణాసిలో భారీ ట్రాఫిక్ జామ్ దృష్ట్యా ఫిబ్రవరి 12వరకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వ చ్చే వాహనాలను పరిపాలన నిషేధించింది. యూపీ,65కాకుండా వేరే ఏ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను నగరంలోకి అనుమతించడం లేదు. వ్యాపారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమైన ట్రక్కులు, వాహనాలను అర్ధరాత్రి 12గంటల నుండి తెల్లవారుజామున 4గంటల వరకు విశ్వేశ్వర్‌ంజ్మండి, పహాడియా మండిలకు వెళ్లడానికి అనుమతిస్తున్నారు.



# కాంగ్రెస్ పాలనలో రైతులది భరోసా లేని బ్రతుకులు మాజీ ఎమ్మెల్యే పెద్ది





**నివాస్ న్యూస్ నర్సంపేట**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని డిమాండ్ చేస్తూ స్వగ్రామామైన నల్లబెల్లిలో రైతుల నిరసన కార్యక్రమ0లో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బోనస్ హామీ బోగస్ అని తేలిపోయింది.. రుణమాఫీ కాక రైతు బ్రతుకు రణంగా మారింది.. కాంగ్రెస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకైంది.. వ్యవసాయ కూలీలను బానిసలుగా చూస్తున్న కాంగ్రేస్ సర్కార్.. బీఆర్ఎస్ ఆద్వర్యంలో ఏక కాలంలో 179 గ్రామ పంచాయితీల్లో రైతన్న నిరసనగళం కర్షకులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుపై తమ గళం విప్పి గర్జించిన రైతులు,రైతు కూలీలు. రుణమాఫి,రైతుభరోసా,బోనస్,రైతుకూలి సాయం పేరుతో రైతన్నకు డోకా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రోడ్లపైకి వచ్చి రేవంత్ సర్కారుపై మెరుపు నిరసన తెలిపిన రైతులు.. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యక్షంగా నిరసనలో పాల్గొన్న 20 వేల మంది రైతులు.. సర్కారు అసమర్థతను నిలదీసేందుకు కదంతొక్కిన 179 పల్లెలు.. హామీలు అమలు చేయ్.. లేదంటే దిగిపో అంటూ గర్జించిన రైతులు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం 420 హామీలు అమలు చేయకుండా మోసపూరిత మాటలతో పబ్బం గడుపుతున్న రేవంత్ రెడ్డి



**నివాస్ న్యూస్ నర్సంపేట**

ఖానాపూరం మండలం సర్కారుపై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని 20 గ్రామపంచాయతీలో పలు డిమాండ్లపై నిరసన వ్యక్తం చేసిన ఖానాపురం మండల బిఆర్ఎస్ నాయకత్వం నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన పైలెట్ ప్రాజెక్టును యధావిధిగా అమలు చేయాలి. వ్యవసాయ రంగానికి కోతలు లేకుండా 24 గంటలు కరెంటు ఇవ్వాలి. అన్ని గ్రామాల్లో గ్రామ సభల ద్వారా అర్హులుగా గుర్తించిన వారికి సంక్షేమ పథకాలు ఎప్పుడు ఇస్తారో వెంటనే ప్రకటించాలి ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్ని ప్రతి క్వింటా ధాన్యానికి బోనస్ వెంటనే అందించాలి. రైతులందరికీ రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు వెంటనే అందించాలి ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి రైతుకు ఆత్మీయ భరోసా కింద 12000 అందించాలి. ఎన్నికల కోసం కాంగ్రెస్ నయా నాటకం.. ఎన్నికల తర్వాత పథకాలన్నీ గోవిందా.. గోవిందా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి హామీలు గుప్పించి తీరా గద్దెనెక్కాక సబ్బండ వర్గాలను అన్యాయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షసనందం పొందుతుందని ఒడిసిమ్స్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని పెద్ద ఎత్తున ప్రజల మద్దతుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత, దొంగ హామీలుగా చరిత్రలో నిలిచిపోనున్నాయని హెద్దేవా చేశారు. నర్సంపేట నియోజకవర్గానికి పెద్ది సుదర్శన్ రెడ్డి రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని తీసుకువస్తే అధికారంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే దాన్ని కూడా నిలుపుకోలేని నిస్సహాయక స్థితిలో ఉ ఒడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సన్నబడ్లకు ఎకరాకు రూపాయలు 500 బోనస్ ఇస్తానని చెప్పి నేటికీ రైతులకు ఖాతాల్లో జమ చేయకుండా బోగస్ మాటలకే పరిమితమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులందరికీ పథకాలు అంటూ మోసపూరిత ప్రకటనలు చేస్తూ లబ్ధిదారుల ఆశల్లో నీళ్లు చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత యాసంగి సాగులో ప్రభుత్వం కరెంటు కోతలకే పరిమితమైందని, కోతలు లేని కరెంటు అందించి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీ కార్డులు కలిగిన ప్రతి రైతుకు ఏడాదికి 12 వేల రూపాయలు అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. రెండు లక్షల రుణమాఫీ తో పాటుగా రైతు భరోసా కింద భూమి కలిగిన ప్రతి రైతుకు ఎకరాకు 15వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# రైతు వ్యతిరేఖ సర్కారుపై అశోక్ నగర్ రైతన్న రణం.



**నివాస్ న్యూస్ నర్సంపేట**

ఖానాపూర్ మండలం అశోక నగర్ గ్రామములో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించన నిరసన కార్యక్రమానికి గ్రామ ఇంచార్జి డీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ మాట్లాడుతూ ప్రజా వెతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నీలాధియాలి అని పిలుపు నివ్వడం జరిగింది బోనస్ హామీ బోగస్ అని తేలిపోయింది. రుణమాఫీ కాక రైతు బ్రతుకు రణంగా మారింది. కాంగ్రెస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకైంది. వ్యవసాయ కూలీలను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ సర్కార్. వ్యవసాయం పండగైన చోట తమ అనాలోచిత నిర్ణయాలతో దండగలా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై గర్జించిన అశోక్ నగర్ రైతాంగం. ఈకార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ ప్రజలు పార్టీ బాధ్యులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలుపాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు ఆహ్వానం.



**నివాస్.న్యూస్ ప్రతినిధి.**

నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం అమ్మపల్లి గ్రామంలో నూతన శ్రీ బీరలింగేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే. వాకిటి శ్రీహరి కు ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో వద్వాట్ మాజీ: సర్పంచ్ జి.రవీందర్ అమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ. బలగారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ జి. శశిధర్ రెడ్డి, శ్రీమతి లావణ్య దంపతులను ఆత్మీయ సన్మాన పత్రం

## -ఘనంగా సత్కరించిన ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు.






**అమీనుపూర్ ఫిబ్రవరి 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

అమీనుపూర్ మున్సిపాలిటీ 13 వార్డు పరిధిలోని మల్లారెడ్డి నగర్ కాలని, ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ గణేష్ మండపంలో తేది. 9-2-2025 ఆదివారం రాత్రి 8 గంటలకు జరిగిన ఆత్మీయ సమావేశంలో కాలని వాస్తవ్యులు అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జి. శశిధర్ రెడ్డి, వారి సతీమణి 13 వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి జి. లావణ్య దంపతులను ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ రాఘవేంద్ర, ట్రెజరర్ నాగయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దీపక్, అభిషేక్, సత్యనారాయణ, సిద్ధ లింగ, కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. శ్రీ శశిధర్ రెడ్డి, శ్రీమతి లావణ్య దంపతులు వారి పదవీ కాలంలో 13 వార్డులో సిసి రోడ్లు, మంచి నీటి పైప్స్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వర్క్స్, తమ సొంత నిధులతో వార్డు పరిధిలో గణేష్ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించి 13 వార్డు ప్రజల అభిమానాన్ని పొందిన సందర్భంగా ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ కాలనీవాసులు గెట్ టు గెదర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ మెంబర్ శ్రీ శశిధర్ రెడ్డి దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించి "ఆత్మీయ సన్మాన పత్రం" ముద్రించిన జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమం ఒక పండుగలా సాగింది అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కాలనీవాసుల గెట్ టు గెదర్ కార్యక్రమంలో భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ ఆతిథ్యానికి శ్రీ శశిధర్ రెడ్డి దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా :గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



**నివాస్ న్యూస్ నర్సంపేట**

నర్సంపేట నియోజకవర్గంలో బలపడుతున్న బీజేపీ. కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నుండి బీజేపీలోకి చేరికలు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు,మహిళలు బీజేపీలో చేరుతున్నారని పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన నందిగామ బూత్ అధ్యక్షులు ఇంగోలి రాజమల్లు ఆధ్వర్యంలో నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర్తాల చెన్నయ్య, తిప్పరపు శివ,బిఆర్ఎస్ నాయకులు జంగిలి పద్మ,భూక్యా రాజేందర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా నియోజకవర్గంలో పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసే విధంగా కార్యచరణ రూపొందించి రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,జీ మహేందర్ రెడ్డి,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,మండల నాయకులు దికొండ సునీల్,మద్రి నాగరాజు,నందిగామ బూత్ అధ్యక్షులు ఇంగోలి రాజమల్లు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

## -దర్శించుకున్న పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చేరు: ఫిబ్రవరి 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై కార్లతో హల్‌చల్

శంషాబాద్: గుర్తు తెలియని వ్యక్తులు ఓఆర్ఆర్‌పై ఆదివారం తెల్లవారు జామున రెండు కార్లతో హల్‌చల్ చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి 9 గంటలకు ఔటర్ రింగ్ రోడ్డుపై పెట్రోలింగ్ వాహనం డ్రైవర్ రాజు, అతని సహాయకుడు మణిరాజ్‌తో కలిసి రాత్రి విధులు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున 3గంటలకు వారు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో శంషాబాద్ టోల్‌గేట్ ఎగ్జిట్ నెం.16, పెద్ద గోల్కొండ టోల్‌గేట్ ఎగ్జిట్ నెం. 15 మధ్య ఆర్‌హెచ్‌ఎస్ -136 కెఎం వద్ద ఓఆర్ఆర్ రోడ్డుపై ఇద్దరు గుర్తు తెలియని కార్ల డ్రైవర్లు తమ కార్లతో విన్యాసాలు చేస్తున్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వారు కార్లను నిర్లక్ష్యంగా నడిపారు. ఈ విషయం పెట్రోలింగ్ సిబ్బందికి అందడంతో కరిగుల శ్రీరామ్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వీరిని చూసిన ఆ కార్ల డ్రైవర్లు తమ కార్లతో అక్కడి నుంచి పారిపోయారు. దాంతో వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి గుర్తుతెలియని వ్యక్తులు కార్లతో విన్యాసాలు చేశారని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లను 18శాతానికి పెంచాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** వరంగల్ : 2011 జనాభా ప్రకారం ఎస్సీల జనాభా 18 శాతానికి పెరిగినందున.. ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచి వర్గీకరణ చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువడిన వెంటనే దేశంలో ముందు స్పందించింది సీఎం రేవంత్‌రెడ్డేనని గుర్తు చేశారు. కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ రిజర్వేషన్లను పెంచి వర్గీకరణ అమలు చేయాలన్నారు. 1994లో మొదటిసారి తాను ఎమ్మెల్యేగా గెలిచానని, ఆనాడే వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందన్నారు. 30 ఏండ్లుగా ఈ ఉద్యమానికి అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతి చ్చాయని తెలిపారు. అయినా వర్గీకరణకు 30 ఏండ్లు పట్టిందన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాల పక్షాన సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వా నికి కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి బీఆర్ఎస్సే కారణమని అన్నారు.

ఆప్ ఓడిపోయినందుకు బీజేపీ కంటే కేటీఆర్ ఎందుకు ఎక్కువ సంతోషపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. నీతివంతమైన పాలన నినాదంతోనే మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు ఆప్ పాలన బాగానే ఉందని, రెండో దఫా ఆప్, బీఆర్ఎస్‌తో స్నేహం చేసి లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కుందని, దాంతో అధికారం కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే ఆప్ అధికారంలోకి వచ్చేదని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు ఆలోచించు కోవాలన్నారు.

# లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన చిలకలూరిపేట మండలం ఎం.ఈ.ఓ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

ఫిబ్రవరి 10 చిలకలూరిపేట ఎంఈఓ లక్షిబాయి నివాసం పై ఏసీబి దాడి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు చల్లా వెంకట శ్రీనివాస రావు పిర్యాదు మేరకు దాడి చేసిన ఏసిబి అధకారులు పీ ఎఫ్ డబ్బులు ఫైల్ ట్రెజరీ కి పంపడానికి 30 వేలు డిమాండ్ చేసిన ఎంఈ ఓ డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసీబి అధికారులు మధ్యవర్తి మాజేటి వెంకట శ్రీనివాస్ రావు చేత డబ్బులు డిమాండ్ చేసిన ఎంఈఓ లక్ష్మి ఇద్దరినీ పట్టుకున్న గుంటూరు ఏసీబీ అధికారులు



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రానిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుంది : పి ఈ టి బి గోపాలం.

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న, హైదరాబాద్ దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఎంపికలో, నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కావలి సురేష్ పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన సురేష్ ను, అందుకు కృషి చేసిన పిడి స్వరూపను ఈ నెల 10న నర్వ పాఠశాలలో రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం శాలువాతో ఘనంగా సన్మానించి మెడల్ సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. జాతీయ స్థాయికి ఎంపికైన సురేష్ ఈ నెల 21 నుండి 23 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పిడి స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత పి ఈ టి బి.గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ,మానసిక ఉల్లాసము, శారీరక దృఢత్వం, సమాజంలో గౌరవం ఉంటుందని, ఉద్యోగాలలో మంచి అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు క్రీడాభిమాని, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆదేశాల మేరకు నర్వ మండల బిజెపి అధ్యక్షుడు అజిత్ రెడ్డి సురేషును సన్మానించి అభినందించారు. బి.గోపాలం కు పాఠశాల హెచ్ఎం మధుసూదన్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జనగామ రాష్ట్ర స్థాయి సైకిలింగ్ పోటీలలో పాల్గొన్న నర్వ పాఠశాల విద్యార్థులు ఆర్. అశ్విని, సి



.స్వప్న, మహేష్, కళ్యాణ్, ఎండి అజహార్ లకు జిల్లా సైకిల్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ హెడ్మాస్టర్ మధుసూదన్, పిడి స్వరూప, ఉపాధ్యాయులు మన్యం, మల్లేష్, సురేష్, ,శ్రీశైలం, స్నేహ, విజయలక్ష్మి, రఘు, ప్రకాష్, నందిని , రాజు,విద్యార్థుల తల్లిదండ్రులు అయ్యన్న, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బి టి ఎం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ముడుమాల హైస్కూల్ విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలలో మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు ప్రత్యేక ఐడెంటిటీ ఉండాలనే ఉద్దేశ్యంతో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు దాదాపు 46 స్పోర్ట్స్ డ్రెస్ లను బి టీ ఏం సేవ ఫౌండేషన్ అధినేత బి తిమ్మయ్య, హైస్కూల్ ఇంచర్జీ ప్రధానోపాధ్యాయులు కుర్మన్న, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, పీఈటీ మీనా కుమారి, ఉపాధ్యాయులు జి రమేష్, మాధవి, తిమ్మప్ప, కలిమొద్దిన్, ఫౌండేషన్ సభ్యులు, యండి సోఫీ, తిమ్మప్ప, వెంకటేష్ గౌడ్, రవి కుమార్ గౌడ్, పరశురామ్, గౌస్, ప్రశాంత్ తదితరులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు చదవుతో పాటు ఆటలలో చక్కగా రాణించి పాఠశాలకు, గ్రామినికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు మరియు విద్యార్థులు బి టీ ఎం సేవ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేటీఆర్ రాబోయే ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ సెగ్మెంట్లో ఎక్కువ సీట్లలో గెలిపించి చూపించాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్.నియోజకవర్గం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం లో ఎవరి బలాబలాలేంటో తేల్చుకుందామని, బీఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కన్నా ఎక్కువ సీట్లు గెలిపించి చూయించాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. కొడంగల్ లో ధర్నా పేరుతో మాజీ మంత్రి కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి కి సవాల్ విసరడం అర్థ రహితమని అన్నారు. గతంలో ఇలాంటి పనికిరాని సవాళ్లు చాలా చేశారని గుర్తు చేశారు. వీలైతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొడంగల్ లో ఎక్కువ ఎంపీటీసీ, జెడ్పీటీసీ సీట్లు గెలిపించి మీ సత్తా నిరూపించుకోవాలని ఎమ్మెల్యే చాలెంజ్ చేశారు. నర్వ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని, రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.



కేటీఆర్ ఇలాంటి చిలిపి సవాళ్లు మానుకోవాలని లేకపోతే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

## -మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్ రువు: ఫిబ్రవరి 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం బచ్చుగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట రెడ్డి, అంతిరెడ్డి, బిక్షపతి, రామచందర్, జంగారెడ్డి, గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పసుపులేటి.నందిని కి 5,000 ఆర్థిక సహాయం చేసిన బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసులు ఇండియన్ టింబర్ డిపో



నివాస్ న్యూస్ ప్రకాశం జిల్లా గిద్దలూరు

గిద్దలూరు బలిజ సంఘం మన బలిజ కులస్తులు అయిన పసుపులేటి శివయ్య కూతురు అయిన నందిని గుంటూరు లో ఇంటర్ పూర్తి చేసుకొని ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు సెలెక్ట్ అయ్యింది ,గన్నవరం,విజయవాడ దగ్గర ప్లేసెమెంట్ ట్రైనింగ్,అడ్మిషన్ ఫీజ్ 1,40,000/- .కట్టవలసి వచ్చింది. కావున వాళ్లకు ఆర్థిక పరిస్థితి బాగోలేదు కాబట్టి,మన బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి.శ్రీనివాసులు గారు,నందిని కి సహాయం చేయుటకు ముందుకు వచ్చారు ,అలాగే మిగిలిన బలిజ సోదరలు అందరూ,ఎవరికి తోచిన సహాయం వారు చేయవలసినదిగా కోరుకుంటూన్నాము. పసుపులేటి నందిని భవిష్యత్ ను కాపాడుటకు ముందుకు రండి ఈ కార్యక్రమం లో బలిజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి అండగా ఆటో యూనియన్ నాయకులు



నివాస్ న్యూస్ నర్సంపేట

ఖానాపురం మండలం బుధరావు పేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సిర్ర మహేష్ అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబన్నీ పరామర్శించి వారి దశ దిన కార్యక్రమానికి 1క్వింటా బియ్యం మరియు 26000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుధరావు పేట ఆటో యూనియన్ అధ్యక్షుడు పసునూరి వెంకన్న(డాల్) నర్సంపేట బస్టాండ్ అడ్డ అధ్యక్షుడు పసునూరి సత్యం,మంగలవారిపేట ఆటో యూనియన్ అధ్యక్షుడు చాగంటి యాకన్న, గౌరవ అధ్యక్షుడు దారవత్ హేమ, ఆటో యూనియన్ నాయకులు పసునూరి రమేష్ ,నందగిరి ప్రభాకర్, గుండ్రపెల్లి శ్రీను,మూడు నాజీ,తుమ్మేటి రాజు, మోడెం ఎల్లాగౌడ్, ఉపేందర్, లచ్చిరాం, సురేష్,గుండు బాలకృష్ణ ,తాళ్లపల్లి సుధాకర్, కోడి శీను,వెంకన్న, గొడిశాల రాజు, రామచంద్రు,ఆకుల సందీప్, యకవీరేంద్రమ్, స్వామి,ముషీద్, యాకూబ్ పాషా, భరత్, తదితరులు పాల్గొన్నారు

# స్నేహా చికెన్ అక్రమాలపై విచారణ జరపండి.

నివాస్ న్యూస్ ప్రతినిధి.

భూకబ్జాలు, జలదోపిడీతో దౌర్జన్యం కంపెనీకి సహకరిస్తున్న ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్నేహ చికెన్ పరిశ్రమ జలదోపిడి మరియు భూ ఆక్రమణలపై విచారణ జరిపి కంపెనీపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సహకరిస్తున్న ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు గారిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలోని శంకర సముద్రం రిజర్వాయర్ నుంచి స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ అక్రమంగా నీటిని తీసుకెళ్తుందని, అనధికారికంగా పెద్ద ఎత్తున నీటిని తోడుకోవడం వల్ల తాగునీరు, సాగునీటి అవసరాల కోసం రిజర్వాయర్‌పై ఆధారపడిన స్థానిక రైతులు నష్టపోతున్నారన్నారు. నీటిపారుదల శాఖ నిబంధనల ప్రకారం, రిజర్వాయర్ నీటి పారిశ్రామిక వినియోగం తాగు మరియు వ్యవసాయ అవసరాలకు ద్వితీయంగా ఉండాలని, అయినప్పటికీ కంపెనీ అవసరమైన అనుమతులు లేకుండా ప్రతిరోజూ 10 లక్షల లీటర్లకు పైగా నీటిని వెలికితీస్తూనే ఉందన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ ప్రభుత్వ భూమిని పారిశ్రామిక విస్తరణ కోసం ఆక్రమించిందని, రెవెన్యూ రికార్డుల ప్రకారం, ఈ భూమిని ప్రైవేట్ పరిశ్రమల అవసరాలకు కేటాయించలేదని, అయినప్పటికీ సరైన అనుమతి లేకుండా కంపెనీ ఆక్రమించుకుని వినియోగిస్తోందన్నారు. వ్యవసాయం మరియు సమాజ



ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ భూములను ప్రైవేట్ వాణిజ్య ప్రయోజనాల కోసం చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకుంటున్నారని రైతులు మరియు స్థానిక నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కంపెనీ పారిశ్రామిక వ్యర్థాలు మరియు కాలుష్య కారకాలను సరైన శుద్ధి చేయకుండా విడుదల చేస్తోందని, తద్వారా గాలి, నేల మరియు నీరు కలుషితం అవుతోందన్నారు. కంపెనీ కార్యకలాపాల వల్ల దుర్వాసన, శ్వాసకోశ సమస్యలు, సమీపంలోని నీటి వనరులు కలుషితమవుతున్నాయని స్థానికుల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి స్నేహ చికెన్ పరిశ్రమ అవసరమైన పర్యావరణ అనుమతులు మరియు కాలుష్య నియంత్రణ చర్యలను పొందిందా లేదా అనే సందేహాలు కలుగుతున్నాయన్నారు. రెవెన్యూ చట్టాలు, నీటి వనరుల నిర్వహణ చట్టాలు మరియు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించినందుకు కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్,దేవర శివ, అక్కల మల్లేష్ గౌడ్, మ్యాదరి రాజు, దుప్పల్లి మహిందర్, సంద శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టాలెంట్ 2025 మిస్టర్ తెలంగాణ అవార్డు గ్రహీత డాక్టర్ గంగి మల్లేష్

## సేవతోనే అవార్డులు వస్తాయని డాక్టర్ గంగి మల్లేష్

## ఇంటర్నేషనల్ ఫిలిం టాలెంట్ అవార్డు మిస్టర్ తెలంగాణ 2025 డాక్టర్ మల్లేష్

## రోల్ మోడల్ గా మారిన డాక్టర్ గంగి మల్లేష్

## మిస్టర్ హైదరాబాద్ 2025 అవార్డు గ్రహీత గంగి శివశంకర్


నివాస్ న్యూస్


మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టాలెంట్ అవార్డు 2025లో భాగంగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో డాక్టర్ గంగ మల్లేష్ కు మిస్టర్ తెలంగాణ అవార్డు, తన కుమారుడైన గంగి శివశంకర్కు మిస్టర్ హైదరాబాద్ 2025 అవార్డు గ్రహించడం జరిగిందని అన్నారు. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టాలెంట్ 2025 లో భాగంగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగి మల్లేష్ మాట్లాడుతూ ప్రజాసేవలో ఉన్నట్లయితే ఏలాంటి అవార్డులైన అందుతాయని, నిరంతరం ప్రజల కోసం పాటుపడే నాయకుడనని ఆయన తెలిపారు. గతంలో డాక్టరేట్ అవార్డు వచ్చిందని, స్ఫూర్తి బుక్ వరల్డ్ రికార్డులో చోటు దక్కిందని, గతంలో సర్పంచ్ గా సేవలు అందించినందుకు ఉత్తమ గగ్రామ సర్పంచ్ గా అవార్డులు గ్రహించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజల కోసం తమ సొంత డబ్బులు ఖర్చు చేసి సేవ చేయడం అంటే అంత సులభమైన పని కాదని, ప్రజా సేవలో ఆయనకు మంచి గుర్తింపు ఉన్న నాయకుడనే అన్నారు. ప్రతినిత్యం పేద ప్రజల బడుగు బలహీన వర్గాల గురించి పోరాటం చేసే నాయకుడని, ఉన్నతమైన విద్య, వైద్యం ఇలా సేవా కార్యక్రమాలు చేయడం ఆయన నైజం అని అన్నారు. తన కుమారుడైన గంగి శివశంకర్కు మిస్టర్ హైదరాబాద్ 2025 అవార్డు గ్రహించడం జరిగిందని, తనతో పాటే సేవలు చేస్తూ ఉంటాడని, అందుకు అతనిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అతను సంఘ సేవకుడే కాక క్రికెట్లో మంచి ప్రావీణ్యం గల వ్యక్తిగా ఎదుగుతున్నాడని,



అందులో భాగంగానే మిస్టర్ హైదరాబాద్ అవార్డు గ్రహించడం జరిగిందని మరింత బాధ్యతలు పెంచిందని తెలిపారు. మాకు ఈ అవార్డులో రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డులను మిస్సెస్ 2021 సృజన చేతుల మీదుగా అందుకోవడం మాకు ఎంతో గౌరవ కారణమని డాక్టర్ గంగి మల్లేష్ అన్నారు. ఈ అవార్డుకు సహకరించిన ప్రతి వ్యక్తికి ప్రతి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ మరింత చురుకైన పాత్రను పోషిస్తానని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవలో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డులే కాకుండా, ఫ్యాషన్ షోలు నిర్వహించడం జరిగిందని, అవార్డు ప్రధాన ఉత్సవం పుష్పా సినిమా సైడ్ క్యారెక్టర్ జగదీష్ అలియాస్ కేశవ రావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంకు నిర్మాతలు, డైరెక్టర్లు, నటీనటులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగి సాయి కిషోర్, సాయికిరణ్, సాయి చరణ్, కీర్తి శ్రీనివాస్, గంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 57 ఫిర్యాదులు.





నివాస్ న్యూస్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 57ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# ఆపస్మారక స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్




మేడ్చల్ జిల్లా : కీసరలో గల రామలింగేశ్వర వైన్స్ లో అపస్మారక స్థితిలో ఒక గుర్తు తెలియని మగవ్యక్తి ఉన్నాడని సమాచారాన్ని తెలుసుకున్నా కీసర పోలీసులు వెంటనే ఘటన స్థలానికి వెళ్ళి ఓ ప్రవేటుహాస్పిటల్ కు తరలించగ డ్యూటి డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించినారు. ఇట్టి గుర్తు తెలియని వ్యక్తి యొక్క వయస్సు సుమారుగా 35నుండి40 సంవత్సరాలు కలిగి ఉంటాడని అంచన వేశారు అతను గ్రే కలర్ షర్ట్ , బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ దరించి ఉన్నాడు . ఈ విషయం పై కీసర పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాపుతులో భాగంగా పైనా చూపిన ఫోటోలోని వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినచో కీసర పోలీస్ స్టేషన్ కు గాని, లేదా రాచకొండ కంట్రోల్ రూం కి గాని వివరములు తెలువగలరు . తెలువవలసిన ఫోన్ నెంబర్లు 8712662191, 8712662115, 8712662109 .

# పార్టీ ఫిరాయింపు పిటిషన్ పై నేడు విచారణ!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ఈరోజు విచారణ చేపట్టనుంది, కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఎమ్మెల్యే లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లపై ఇవాళ సుప్రీం కోర్టు లో విచారణ జరగనుంది. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరెకపూడి గాంధీపై చర్యలు తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని కోరుతూ.. బి ఆర్ ఎస్ నాయకులు రిట్ పిటిషన్ వేశారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిపై చర్యలకు ఆదేశాలివ్వాలని కోరుతూ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి కేపీ వివేకానంద్,వేర్వేరుగా స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే, ఆ మూడు పిటిషన్లను కలిపి ఇవాళ జస్టిస్ బీఆర్ గవాయి జస్టిస్ కే.వినోద్ చంద్రన్ ద్విసభ్య ధర్మాసనం విచారించనుంది. కాగా, బీఆర్ఎస్ ఫిర్యా దుపై లిఖితపూర్వకంగా స్పందించాలని ఈ నెల 4న పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేసిన సంగతి పాఠకులకు తెలిసింది.

# భోజన సమయంలో విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి నివాస్ న్యూస్ ఫిబ్రవరి10

విద్యార్థులు భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలనీ నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనుమలపల్లి ప్రభుత్వ హైస్కూల్ లో సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని కోరారు. రోజులో బయటకు వెళ్లినప్పుడు చేతులు ఎక్కడ పడితే అక్కడ ముట్టుకొని అదే చేతులతో ఆహారాన్ని తీసుకుంటే కడుపులో నులి పురుగులు పడి కడుపు నొప్పి తదితర వ్యాధులు వస్తాయని అన్నారు. ఈ విషయంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలనీ అప్పుడే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన టాబ్లెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ పనులను చేపట్టాలి

నివాస్ న్యూస్ ప్రతినిది హైదరాబాద్ : తునికాకు సేకరణ పనులను చేపట్టి, తక్షణమే టెండర్లు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, గిరిజనేతర పేదలకు ఉపాధిని కల్పిస్తున్న తునికాకు సేకరణ పనులను ప్రతి ఏడాది జనవరి నాటికే టెండర్ల ప్రక్రియను అటవీశాఖ పూర్తిచేస్తుందని గుర్తు చేశారు. ఈ ఏడాది ఎందుకు తాత్సారం చేసిందని ప్రశ్నించారు. టెండర్ల పనులు పూర్తికానందున ఆదివాసీలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 14 జిల్లాల్లో తునికాకు సేకరణను అటవీశాఖ చేపడుతుందని తెలిపారు. దాదాపు 10లక్షల మంది దీనిపై ఆధారపడి లబ్దిపొందుతున్నారని వివరించారు. లోడిరగ్, అన్‌లోడిరగ్ తదితర పనులతో పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తున్నదని తెలిపారు. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఫిబ్రవరిలో పూనింగ్ చేస్తారని పేర్కొన్నారు. ఫలితంగా ఎక్కువగా దిగుబడి వస్తుందని తెలిపారు. కానీ ఈ పని సకాలంలో జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీశాఖ స్పందించటంలో నిర్లక్ష్యముందని విమర్శించారు.

# ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ కలెక్టర్ హరేంద్రప్రసాద్‌తో మర్యాదపూర్వక కలయిక




గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర డైరీని సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి(ఎన్ఎజె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఈ సందర్భంగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జర్నలిస్టుల సంఘం నాయకులు గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణలు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర కార్యవర్గం పూర్తిస్థాయి సమాచారంతో డైరీని ప్రచురించడం జరిగిందన్నారు.ఇక ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు మరోసారి పూర్తిస్థాయిలో తెలియజేస్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టులకు సంబంధించిన కమిటీల్లో సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, అలాగే ప్రమాద బీమా పాలసీని పునురుద్దరించాలని, తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల మాదిరిగానే పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని కోరనున్నట్లు వీరు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, పిల్లా నగేష్ బాబు,స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కార్యదర్శి కెవి శర్మ, జాయింట్ సెక్రటర్‌లు రవిశంకర్, రాజశేఖర్, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ కార్యదర్శి కె.మధన్, సభ్యులు శ్రీలత, రేణుక పట్నాయక్,సతీష్‌బాబు, గోపి నాధ్ లతో పాటు పలువరు పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుకి 87వ వార్డు వైసిపి పార్టీ శ్రేణులు అభినందనలు



గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10

జన హృదయ నేత వైయస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీ ఉన్నతికి దోహదం చేసే ప్రతీ ఒక్కరికీ సముచితమైన స్థానం ఏర్పడుతుందని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైయస్సార్సీపీ)మహిళా విభాగం మహా విశాఖ అధ్యక్షురాలు,డాక్టర్.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు పేడాడ రమణీ కుమారి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు వైయస్సార్సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన ప్రముఖ సంఘసంస్కర్త, అభ్యుదయ వాదిగా విశేషమైన ప్రాచుర్యాన్ని పొందిన పేడాడ రమణీ కుమారిని మహా విశాఖ నగరంలో ఉన్న ఆమె స్వగృహంలో మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)87వ వార్డుకు చెందిన వైయస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గపు దాలప్పలు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ జ్ఞాపిక పూలబొక్కెలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలను తెలియజేశారు,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వైయస్సార్సీపీ సీనియర్ నేత ప్రగాఢ వేణుబాబు మాట్లాడుతూ ఇటువంటి ఉన్నతమైన పదవులు మరిన్ని అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తు న్నామని,అంతేకాకుండా జన హృదయ విజేత,సుపరిపాలన దక్షులు,దైవాంశ సంభూతులైన పూజ్యశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర సంక్షేమాభివృద్ధికి,రాష్ట్ర ప్రజల నమ్మకానికి మారుపేరని,వైయస్సార్సీపీ కష్టకాలంలో నిలిచిన పార్టీ శ్రేణులను గుర్తించి వారిని ఉన్నతమైన స్థానంలో నిలబెడతారని,పార్టీ శ్రేణులకు మరిన్ని పదవులు ఇచ్చే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేదప్రజల అభ్యున్నతికి చేసిన వినూత్నమైన సేవలను కొనియాడారు ఈ అభినందన వేడుకలో ఎంవీ రమణ,వార్డు ప్రధాన కార్యదర్శి ముద్దపు దామోదర్,ప్రగడ శ్రీనివాస రావు,మార్పు శేషు,సబ్బవరపు ఈశ్వరరావు,గుంట్ల శ్రీను,ప్రగడ శంకర్రావు,కేవీ నారాయణ,పూడి శ్రీను,గున్న రామారావు, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు,కళింగ యూత్ సభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై దాడి



నివాస్ న్యూస్ ప్రతినిధి మొయినాబాద్ : రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై రామరాజ్యం పేరుతో 20 మంది దాడి చేశారు. ఈ ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీఎస్ రంగరాజన్ చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకునిగా పనిచేస్తున్నాడు. తాను ఇంట్లో ఉన్న సమయంలో రామరాజ్యం పేరుతో 20 మంది వచ్చారు. ఇటీవల ఆలయంలో జరిగిన ఓ ఘటనపై వారు రంగరాజన్‌తో గొడవకు దిగారు. దేవాలయానికి చెందిన గోవును ఇతర మతస్తులకు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ బాధ్యతలు తమకు అప్పగించి రామరాజ్యంలో చేరాలని డిమాండ్ చేశారు. దాంతో అర్చకునికి, వచ్చిన వారికి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో అర్చకునిపై దాడికి దిగారు.

# ఘనంగా 'ఐజాహ్' పుట్టినరోజు వేడుకలు.

సంగారెడ్డి, ఫిబ్రవరి 10, నివాస్ న్యూస్




సంగారెడ్డి పట్టణం, బుధవారం నాడు 'ఎమ్ డి ఐజాహ్' పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాయ్ ఈర్షన్ గారాల పట్టి, సకుటుంబ ప్రీతి పాత్రుడు, అందగాడు, ఆటగాడు, అల్లరి చిచ్చరపిడుగు 'ఎమ్ డి ఐజాహ్' తన పుట్టినరోజు పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణం తన తండ్రి 'ఇర్ఫాన్' నివాసంలో అందరితో ఆహ్లాదకరంగా కలిశారు. ఈ సందర్భంగా ఈర్షన్ వారి అన్న తనయుడైన ఐజాహ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతినిత్యం ఉత్సాహంతో ఉషారుగా అందరితో ప్రేమతో కలిసిమెలసి తత్వంతో.. అందరితో చక్కటి మానవ సంబంధాలు అభివృద్ధికి పాటుపడాలని అందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈర్షన్ ఆకాంక్షించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ఈర్షన్ కు వారి అన్న తనయుడైన ఐజాహ్ ప్రేమపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇక ఐజాహ్ పుట్టినరోజు వేడుకలను ఆయన అనుచరులు, అభిమానులు, మిత్రులు, బంధువులు ఘనంగా నిర్వహిస్తున్నారు. కేకులు కట్ చేసి ఐజాహ్ కు విషెస్ చెబుతున్నారు. ఇక తన తన పుట్టిన రోజున ఐజాహ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అభిమానులకు, స్పెషల్ రిక్వెస్ట్ చేశారు. తను విషెస్ చెప్పేందుకు వచ్చే మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, బొకేలు, శాలువాలు లేకుండానే రావాలని సూచించారు. బొకెలు, శాలువాలు వద్దు.. కరచాలనం, ఆశీర్వాదాలు ముద్దు అని పేర్కొన్నారు. తనకు తన బాబాయ్ ఈర్షన్ ప్రేమ ఎంతో ప్రత్యేకమని తెలియచేసారు. బొకేలు, శాలువాలు, కేక్‌లు, మెమోంటోలకు అయ్యే ఖర్చులను సమాజ, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పేద ప్రజలకు వస్త్రాలు పంపిణీ చేయాలన్నారు. మెడికల్ క్యాంపులు, రక్తదాన, అన్నదాన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనవసరమైన ఖర్చులను తగ్గించాలని.. తన పుట్టిన రోజు వేడుకలు ఎక్కడ నిర్వహించినా.. ఆయా ప్రాంతాల్లో హంగు ఆర్భాట కార్యక్రమాలు తగ్గించుకోవాలన్నారు.

# జిల్లా అధికారుల నుండి ఒత్తిళ్లు వస్తున్నాయి?

-పనులు త్వరగా చేసుకోండి

-అక్రమ నిర్మాణ దారులకు టౌన్ ప్లానింగ్ అధికారుల సలహాలు?

-జోరందుకున్న అక్రమ నిర్మాణాలు



అమీన్పూర్: ఫిబ్రవరి 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి) అమీన్పూర్ లో అక్రమ నిర్మాణాల విషయంలో తరచుగా వివిధ మాధ్యమాలలో కథనాలు రావడంతో నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు జిల్లా అధికారుల నుండి ఒత్తిడి పెరిగిందని త్వర త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అక్రమ నిర్మాణదారులకు సలహాలు ఇస్తున్నట్టుగా గుసగుసలు వినపడుతున్నాయి, అక్రమ నిర్మాణాల విషయంలో ప్రస్తుత పరిణామాలు గమనిస్తే ఇది నిజమే అన్నట్టు అనిపిస్తుంది, అక్రమ నిర్మాణాల బాగోతం జిల్లా అధికారుల దృష్టికి వెళ్ళాక మరింత వేగంగా నిర్మాణాలను పూర్తిచేసే పనిలో పడ్డారు నిర్మాణదారులు, జిల్లా అధికారులు ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో ప్రశ్నార్థకంగా మిగిలింది.

# భారతమాత గృహముల పేరుతో కేంద్ర ప్రభుత్వం నేరుగా లబ్దిదారులకు ఉచిత గృహాలు పంపిణీ చేయాలి

## హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాస్ రెడ్డి





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10

కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రధాన మంత్రి ఆ వా స్ యోజన పి ఎం ఏ వై పథకం కింద భారత మాత గృహముల పేరుతో కేంద్ర ప్రభుత్వం నిధుల నుండి అర్హులైన ప్రతి లబ్ది దారులకు నేరుగా ఉచిత గృహములు నిర్మాణం చేపట్టాలని ప్రజలకు అంద చేయాలని బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రధాన మంత్రి మోదీ మోడీ, కి కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్ ,కి జెపి నడ్డా కి, కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి వినతి పత్రాలు పంపి నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ మండలానికి 5 వేల మందికి లబ్ది దారులకు నేరుగా ఉచిత ము గా నేరుగా భారత మాత గృహముల నామకరణం చేసి పంపిణీ చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ము ఏర్పాటు జరిగి 12 సంవత్సరాల అయినా నిధులు నీళ్లు నియామకాలు ఉచిత గృహముల పంపిణీ చేస్తామని గత ప్రభుత్వాలు ప్రజలకు మొండి చేయి చూపారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో నాసి రకం ఇల్లు మంజూరు చేసి నిర్మించి ప్రజలకు అతి తక్కువ గృహములు అరకొర సౌకర్యాలతో నిర్వహిస్తూ సదుపాయాలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి ఎంపీ లుఈటెల రాజేందర్, ధర్మ పురి అరవింద్ రఘునందన్ రావు డీకే అరుణ జి. నగేష్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి వినతి పత్రాలు పంపి నట్లు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు

## మృతురాలి కుటుంబాన్ని పరమర్శించి పెద్ద కర్మకు బియ్యం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ములుగు కన్నాయిగూడెం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10 తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి, సీతక్క, ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన దుర్గం బానక్క పెద్ద కర్మ ఈరోజున ఉన్నందున వారి కుటుంబానికి 25 కేజీల రైస్ బ్యాగ్ ను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటి రాజబాబు, గ్రామ అధ్యక్షులు సునార్కని శ్రీరాములు, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సునార్కని సాంబశివ, జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్,మాజీ వార్డ్ నెంబర్ దుర్గం రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునార్కని సత్యం, సునార్కని ఆనందరావు, దుర్గం సమ్మయ్య, దుర్గం బాబు, కొండగొర్ల నర్సింగరావు,దుర్గం నర్సయ్య,కుమ్మరి మల్లయ్య, సునార్కని రామారావు, జనగాం సమ్మయ్య,యూత్ నాయకులు కుమ్మరి సంతోష్, జాడి నరేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సునార్కని జెలందర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కల్తీ లడ్డు వ్యవహారంలో నలుగురు అరెస్టు

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నలుగురు నెయ్యి సరఫరాదారులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. తిరుమల ఆలయానికి నెయ్యి సరఫరా చేసిన ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఉన్న బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్.. వైష్ణవి డెయిరీ లిమిటెడ్ సీఈఓ అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా, తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్‌ను అదుపులోకి తీసుకున్నారు. నలుగురు నిందితులను ఈరోజు తిరుపతి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. సిట్ సభ్యుడు, సీబీఐ జాయింట్ డైరెక్టర్ విరేష్ ప్రభు తిరుపతిలో మకాం వేసి కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తు వేగవంతం చేశారు. అనధికార అగ్రిమెంట్లు, రాజకీయ కోణంపై ఆరా తీసిన సిట్ ఈ వ్యవహారంలో అసలు బాధ్యులను గుర్తించినట్లు తెలుస్తోంది. లడ్డూ తయారీ కేంద్రం నుంచి నెయ్యి టెండర్లు, సరఫరా చేసిన సంస్థల వరకు సిట్ పలు కోణాల్లో దర్యాప్తు చేసి, పలువురిని విచారించింది.



# నేటితో ముగియనున్న ఎమ్మెల్సీ నామినేషన్ల గడువు!

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 10 తెలంగాణ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ గడువు నేటితో ముగియనుంది. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ నల్లగొండ- ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో ముగుస్తుండడంతో. ఇప్పటివరకు 85 నామినే షన్లు దాఖలైనట్టు అధికారులు వెల్లడించారు. నేడు గడువు ఆఖరు కావడంతో పెద్దసంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉంది. అటు వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటివరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నేడు పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.





# జూబ్లీహిల్స్‌లో దారుణం.. అర్ధరాత్రి యువతిపై లైంగికదాడి



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఆమనగల్లులో భారీ అగ్నిప్రమాదం



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: ఆమనగల్లు పట్టణంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి దాటిన తర్వాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత గోదాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించాయి. మంటలు తీవ్రమవుతుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మంటలు మరింత వ్యాపించకుండా సమయానుకూలంగా చర్యలు తీసుకోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. గోదాములో పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన సామగ్రి దగ్ధమైనట్లు సమాచారం. అయితే, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆడబిడ్డకి ఏ కష్టం వచ్చినా నిలబడతా అన్నావ్. పవన్ అన్న

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 10 ఏపీలో జనసేన పార్టీ నేతలపై ఇటీవల వరుసగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇటీవల ఓ కార్యకర్త వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం కారును ట్రాక్టర్‌తో ఢీకొట్టిన ఘటన మరువక ముందే తాజాగా తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జి కిరణ్ రాయల్ మీద ఓ మహిళ తనను మోసం చేశాడని ఆరోపణలు చేసింది. ఈ సందర్భంగా బాధితురాలు లక్ష్మి వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఆడబిడ్డకి ఏ కష్టం వచ్చినా నిలబడతా అన్నావ్ కదా పవన్ కళ్యాణ్ అన్నా ఇప్పుడు మీ జనసేన ఇంఛార్జ్ కారణంగా నాకు కష్టం వచ్చింది నాకు అండగా నిలబడవా అన్న! అమ్మాయిలు, మహిళల జీవితాలతో ఆడుకోవడం తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జి కిరణ్ రాయల్‌కి సరదా ఆ మహిళల వద్ద డబ్బులు అయిపోతే సైలెంట్‌గా జారుకుంటాడు. మొన్న మానస నేడు నేను (లక్ష్మి) రేపు ఇంకో అమ్మాయి. ఇలా ఇంకెంత మంది జీవితాల్ని నాశనం చేస్తావ్ కిరణ్ రాయల్?' అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. అతనిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కోరింది.




# హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం




నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: సెలవు దినాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలను చేపట్టొద్దని హైడ్రాకు హైకోర్టు సూచించింది. శుక్రవారం నోటీసులిచ్చి, వివరణ ఇచ్చేందుకు శనివారం ఒక్కరోజే సమయమిస్తూ ఆదివారం కూల్చివేస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్(మం) కోహెడలో నిర్మాణాల కూల్చివేతలపై నమోదైన పిటిషన్‌ను విచారించింది. వివరణ ఇచ్చేందుకు భవన యజమానులకు సహేతుకమైన సమయం ఇవ్వాలని పేర్కొంది.

# ప్రజావాణిలో హీరో అల్లు అర్జున్ మామ ఫిర్యాదు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 10

సినీ నటుడు స్టార్ హీరో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, ఇవ్వాళ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణ లో తన ఇంటి స్థలం సేకరణపై పునరాలోచన చేయాలని కోరారు. రోడ్డు విస్తరణలో తన ప్లాటుకు చెందిన భూమిలో ఒకవైపు 20 అడుగులు, మరోవైపు 30 అడుగులు భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను చంద్రశేఖర్ రెడ్డి కోరారు. కొన్ని నెలల క్రితం కేబీఆర్ పార్కు చుట్టూ జంక్షన్ల అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందుకోసం 1100 కోట్లు ఖర్చు చేయాలని అధికా రులు నిర్ణయించారు. కేబీ ఆర్ పార్కు సమీపంలోని కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్, ముగ్ధ జంక్షన్ల పరిధిలో ఏడు స్టీల్ బ్రిడ్జీలు, ఏడు అండర్ పాసుల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. కేబీఆర్ పార్క్ చుట్టూ, సమీపంలో జంక్షన్ల పరిధిలో ట్రాఫిక్ చిక్కులతోపాటు యూటర్న్ లకు అవకాశం లేకుండా సాఫీగా వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అయితే, కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రస్తుతం ఉన్న 100 ఫీట్ల రోడ్డును రూ. 120 ఫీట్లకు విస్తరించడానికి ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ చేశారు. ఈ క్రమంలో రోడ్డు విస్తరణలో భాగంగా సినీ హీరో బాలకృష్ణ ఇంటిలో కొంతభాగం, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, అల్లు అర్జున్ మామ కె. చంద్రశేఖరరెడ్డితో పాటు పలువురు రాజకీయ పార్టీల నేతలు, బడా వ్యాపారులకు సంబంధించిన స్థలాలు భూసేకరణలో ఉన్నాయి. ఈ క్రమంలో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణలో తన ఇంటి స్థలం సేకరణ పై పునరాలోచన చేయాలని ఆయన అధికారులను కోరారు.



# నియోజకవర్గ ప్రజల్ని కంటి రెప్పలా చూసుకుంటా



నివాస్ న్యూస్ ప్రతినిధి

చండూరు : మునుగోడు నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పల కాపాడుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల చూపు చల్లగా ఉండాలని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి సమస్యలు వున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 19న మునుగోడు లో ని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 1058 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపు మందగించిన 216 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. ఆపరేషన్ చేయించిన వాళ్లకి మళ్లీ ఆదివారం వైద్య శిబిరం నిర్వహించి ఆపరేషన్ చేసిన కన్ను ఎలా ఉంది అని పరీక్షలు చేయించారు. కేవలం ఆపరేషన్లు చేయించిన వారికి మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిసినప్పటికీ గతంలో జరిపిన వైద్య శిబిరానికి రాని వాళ్ళు కూడా(కొత్త వాళ్ళు) రావడంతో 310 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. 58 మందిని వెంటనే ఆపరేషన్ కోసం హైదరాబాద్ పంపించారు. మిగతా వారిని మంగళవారం రోజు పంపించి ఆపరేషన్ పూర్తి చేయిస్తారు. వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అందరిని పరిశీలించి వారి కంటిచూపు మెరుగయ్యేంతవరకు వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. తమ కడుపున పుట్టిన సొంత బిడ్డలే సరిగా పట్టించుకోని ఈ రోజుల్లో సొంత కొడుకు లాగా మా అందరికీ కంటి ఆపరేషన్లు చేయించడమే కాకుండా మళ్లీ మళ్లీ డాక్టర్లతో పరీక్షలు చేయిస్తున్న మనసున్న మంచి మారాజు మా ఎమ్మెల్యే సారు అని బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గాజాపై ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు




నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : ఇజ్రాయెల్ దాడులతో అతలాకుతలమైన గాజాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాను స్వాధీనం చేసుకుంటామంటూ ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు అమెరికా పర్యటన సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాలో హమాస్ లేకుండా చేస్తామని%ా% గాజాను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలను పలు దేశాలు ఖండించాయి. తాజాగా ట్రంప్ మరోసారి అవే వ్యాఖ్యలు చేశారు. గాజాను స్వాధీనం చేసుకుంటామని ఉద్ఘాటించారు. ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణ ఒప్పందం అమలు చూస్తుంటే సహనం నశిస్తోందని అన్నారు. గాజాలోకి హమాస్ మళ్లీ అడుగుపెట్టకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. ప్రత్యామ్నాయం లేకే పాలస్తీనియన్లు శిథిలమైన గాజాలోకి రావాలనుకుంటున్నారని తెలిపారు. గాజాలో ఉన్న పాలస్తీనియన్లను తొలుత మరో ప్రాంతానికి తరలిస్తామని అనంతరం గాజాలోకి అమెరికా బలగాలను దింపి పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపడతామని ట్రంప్ చెప్పారు. గాజాలో పాలస్తీనియన్ల కోసం మంచి ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. గాజాను స్వాధీనం చేసుకోవడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

# శీష్ మహల్‌కు దూరంగానే బీజేపీ సీఎం..!

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో 26 ఏళ్ల తర్వాత హస్తిన కాషాయ వశం అయ్యింది. త్వరలోనే ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. అయితే, ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోయే వ్యక్తి శీష్ మహల్ లో నివాసం ఉండకపోవచ్చని తెలిసింది. శీష్ మహల్‌కు దూరంగా ఉండాలని బీజేపీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా పని చేసిన సమయంలో సివిల్ లైన్స్‌లో ఆయన అధికారిక నివాసం ఏర్పరుచుకున్నారు. అయితే, ఆ నివాసాన్ని బీజేపీ 'శీష్ మహల్'గా అభివర్ణిస్తోంది. ఢిల్లీ సీఎం అధికార నివాసాన్ని దాదాపు రూ. 80 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు ఆరోపిస్తోంది. తమ ఎన్నికల ప్రచారంలోనూ ఇదే అంశాన్ని ఆయుధంలా వాడుకుంది. ఈ బంగ్లాను పునరుద్ధరించడంలో పెద్ద స్కామ్ జరిగిందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసింది. ఈ అంశం ఢిల్లీ ప్రజల్లోకి బాగా వెళ్లింది. ఆప్ ఓటమికి ఇది కూడా ఓ కారణంగా చెప్పొచ్చు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీకి కాబోయే బీజేపీ సీఎం ఈ 'అద్దాల మేడ'లో నివాసం ఉండరని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. శీష్ మహల్‌కు బీజేపీ సీఎం దూరంగా ఉండనున్నట్లు పేర్కొన్నాయి. ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గానూ బీజేపీ ఏకంగా 48 స్థానాల్లో విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహా మనీశ్ సిసోడియా, సౌరభ్ భరద్వాజ్ వంటి కీలక నేతలు సైతం ఓటమి పాలవడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. కీలక నేతల్లో ఆప్ సీఎం ఆతిశీ ఒక్కరే గెలుపొందడం కాస్త ఊరటనిచ్చింది.



# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

నివాస్ న్యూస్ ప్రతినిధి వట్‌పల్లి పేకాట స్థావరాలపై పోలీసులు దాడి జరిపి రూ. 4లక్షల పైగా నగదును స్వాధీనం చేసుకొని 16 మందిపై కేసు నమోదు చేసిన ఘటన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్వెల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు కేంద్రంగా ఆర్గనైజింగ్ టీమ్ అడ్వైజర్ ఆధ్వర్యంలో చాలా ప్రాంతాల్లో పేకాటను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మర్వెల్లి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారంతో.. సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ఆదేశాలతో ఇద్దరు డీఎస్పీ లు, సీఐలు, వట్‌పల్లి పోలీసులు పేకాట స్థావరంపై దాడులు జరిపారు. పేకాట ఆడుతున్న 16 మందిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ. 4,07,855 నగదుతో పాటు, ఒక జైలో వాహనం, ఒక్క బుల్లెట్ బండి, 15 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆర్గనైజింగ్ టీమ్ లీడర్ తప్పించుకొని పారిపోయినట్టు పోలీసులు తెలిపారు.

# యూజీసీని కీలుబొమ్మలా ఆడిస్తున్న కేంద్రం

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థ అనీ, దాన్ని కేంద్రం తన సొంత ఎజెండా అమలుపరిచేందుకు కీలు బొమ్మలా ఆడిస్తున్నది. వర్సీటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు చేస్తుందనీ, ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యుజీసీ నూతన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం డిమాండ్ చేశారు. ఆదివారం హైదారాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన 'యూజీసీ 2025 నిబంధనలు–విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిపై దాడి' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని సంస్కరణల పేరుతో కుట్రలు చేస్తూ విద్య కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. యుజీసీ 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నదనీ, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు రామకష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.ఎ.స్టాలిన్




మాట్లాడుతూ యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని విమర్శించారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైద్ధాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా, హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఆఫీస్ బేరర్స్ ఎన్.ఎ.స్టాలిన్, సంఘమిత్ర జెనా, కే.శివారెడ్డి, కబీర్, హమిమ్ హంజా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

సిద్దిపేట : 48 గంటల్లో కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు ఇస్తున్నామని బోగస్ మాటలు మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. చేతలు మాత్రం చేదుగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్ల కొనుగోలుకు రావలసిన రూ 432 కోట్ల బోనస్‌ను వెంటనే రైతుల అకౌంట్‌లో జమ చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోనస్ డబ్బులు చెల్లించాలని, ఇతర సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అయిందని, సన్న వడ్లకు బోనస్ బోగస్, రైతు భరోసా బోగస్, పంటల బీమా బోగస్ అని అన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉత్తర కుమారుని మాటలు మాట్లాడుతున్నారని, రైతులకు క్షమాపణ చెప్పాలని, పాలాభిషేకాలు ఎందుకని ప్రశ్నించారు. గట్ల మల్యాలకు చెందిన రైతులు ఆదివారం ఉదయం తనను కలిసి బోనస్ డబ్బులు పడలేదని చెప్పడంతో తన నియోజకవర్గమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్లకు బోనస్ పడలేదన్న విషయం తెలిసిందని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వెళ్తే రైతులు, ప్రజలే అభిషేకాలు చేస్తారని ఎద్దేవా చేశారు.

అలాగే, రైతులు పండించిన కందులను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయడానికి సీఎం అనుమతివ్వాలని కోరారు. మంత్రి పొన్నం



ప్రభాకర్ సిద్దిపేటలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కానీ ప్రభుత్వం ఎకరాకు మూడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనన్నారు. ఎకరాకు 6 నుంచి 10 క్వింటాళ్ల వరకు కందులు పండుతాయన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కందులకు రూ 400 బోనస్ అని చెప్పిందని, మద్దతు ధర రూ 7500 ఉందని, బోనస్‌తో కలుపుకొని రూ 7900కి కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతుల పంటలను ఆన్‌లైన్ పొందుపరచకపోవడంతో కొంతమందివి మిస్ అయ్యాయని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు అని, ఈ విషయంపై ఆయన స్పందన లేదని ఆరోపించారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకే బయట అమ్ముకుంటున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

బీఆర్ఎస్‌ది జగమంత..కాంగ్రెస్‌ది సగమంత

బీఆర్ఎస్‌ది జగమంత పాలన అయితే.. కాంగ్రెస్‌ది సగమంత పాలన అని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ తాను తవ్వుకున్న గ్యారంటీల గోతిలో తానే సమాధి అవుతుందని తెలిపారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, కోతలు కోసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు రైతు బంధు ఇవ్వడంలో కోతలు, రెండవ దశ గొర్రెల పంపిణీలో కోతలు, మత్స్యకారులకు చేపల పంపిణీలో కోతలు, కందుల కొనుగోళ్లలో కోతలు, బోనస్ కోతలు అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లకు చెందిన రైతు కనకవ్వకు 31 గుంటల భూమి ఉంటే రైతుబంధు రూ 4650 రావాల్సి ఉండగా రూ 1650 మాత్రమే పడిందని అన్నారు. 6 గ్యారంటీలు అని చెప్పి అర గ్యారెంటీలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, నాయకులు రాజనర్సు, వేణుగోపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, సుందర్, రవీందర్, గుండు భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక సోమవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నది. బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తున్నది. ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వేదిక విజ్ఞప్తి చేసింది. కార్మిక, రైతు, కార్మిక, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేంద్రం బడ్జెట్‌లో భారీ కోతలు పెట్టింది. ముఖ్యంగా కార్మికులకు నెలకు వేతనం రూ. 26వేలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోలేదు. ఉపాధి కూలీలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెట్టి ఆయా వర్గాలను ఉపాధికి దూరం చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించి, రైతులను కూలీలుగా మార్చేందుకు కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించింది. మైనార్టీ, దళిత, గిరిజనుల అభివృద్ధిని నిర్వీర్యం చేసేలా బడ్జెట్ కేటాయింపులు చేసింది. ఈనేపథ్యంలో బడ్జెట్‌లో సవరణలు చేయాలనే డిమాండ్‌తో నేడు మహాధర్నాకు ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపునిచ్చింది. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కేవీపీఎస్,



టీజీఎస్, ఆవాజ్, తెలంగాణ వృత్తిసంఘాల సమన్వయ కమిటీ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పీఎన్ఎం, పట్నం, ఆదివాసీ గిరిజన సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ మహాధర్నా జరుగుతున్నది.

# 14 ఎకరాల చెరకు తోట దగ్ధం

నివాస్ న్యూస్ ప్రతినిధి పుల్కల్. చేతికొచ్చిన చెరకు పంటలో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. పంట మొత్తం దగ్ధమైంది. ఓ పక్క సోమవారం నుంచి పంట కోత చేపట్టాలని కూలీల వద్దకు రైతు వెళ్లగా.. మరోపక్క పంటలో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమయ్యింది. దాంతో ఆ రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో ఆదివారం జరిగింది. బాధిత రైతు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య ముద్దాయిపేట గ్రామ శివారులోని తన 14 ఎకరాల సొంత భూమిలో చెరకు పంటను సాగు చేశాడు. పంట కోతకు వచ్చినా.. లేబర్ కొరత కారణంగా ఆలస్యమైంది.


# హీరోయిన్‌కి ప్రియుడు కావలెనట..!



ఈ వాలెంటైన్స్ డే ప్లాన్ ఏంటి అని ప్రశ్నించిన సమయంలో సరదా సమాధానం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. పదేళ్ల క్రితం రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సీరత్ కపూర్. బాలీవుడ్‌కి చెందిన ఈ అమ్మడు టాలీవుడ్‌లో మొదట్లో వరుసగా సినిమాల్లో నటించింది. కపూర్ బ్యూటీ అనే ట్యాగ్‌తో టాలీవుడ్‌లో మంచి ఆఫర్లు దక్కించుకుంది. కానీ ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేక పోవడంతో ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా వార్తల్లో నిలిచే సీరత్ కపూర్ అడపా దడపా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు హైదరాబాద్‌లో సందడి చేసింది. కరోనా సమయంలో నేరుగా ఓటీటీలో వచ్చిన 'కృష్ణ అండ్ హీజ్ లీల' సినిమాను థియేట్రికల్ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. త్వరలో 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్‌తో థియేటర్ల ద్వారా రాబోతున్న సినిమా ప్రమోషన్ కోసం సీరత్ కపూర్ మీడియా ముందుకు వచ్చింది. సిద్దు జొన్నలగడ్డకు జోడీగా సీరత్ కపూర్ ఆ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. సినిమాను థియేటర్‌లో చూడటం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది. అదే సమయంలో మీడియా వారు.. ఈ వాలెంటైన్స్ డే ప్లాన్ ఏంటి అని ప్రశ్నించిన సమయంలో సరదా సమాధానం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. వాలంటైన్స్ డే ప్లాన్స్ ఏం లేవని, ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాను. మింగిల్ కావడానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చింది. వాలంటైన్స్ డే రోజు ఎవరైనా రోజా ఫ్లవర్ ఇస్తే తీసుకోవడానికి రెడీ అన్నట్లు చెప్పుకొచ్చింది. సింగిల్‌గా ఉన్న సీరత్ కపూర్ వచ్చే వాలంటైన్స్ డే వరకు అయినా మింగిల్ కావాలని కోరుకుంటున్నాం అంటూ సోషల్ మీడియా ద్వారా చాలా మంది ఆమె అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ లో ఎక్కువ శాతం మంది సింగిల్‌గా ఉండరు. రహస్య ప్రేమాయణం సాగిస్తూ ఉంటారు. కానీ సీరత్ కపూర్ మాత్రం సింగిల్ అని క్లీయర్‌గా చెప్పేసింది. రూల్ తర్వాత 'పుష్ప–3' ర్యాంపేజ్! సినిమా ఇండస్ట్రీలో మొదట అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. నటిగా, మోడల్‌గా, డాన్సర్‌గా ఎన్నో రకాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న సీరత్ కపూర్ బాంద్రాలోని నేషనల్ కాలేజీలో ప్రీ యూనివర్శిటీ కోర్సును పూర్తి చేసింది. మాస్ కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ చేయాలని అనుకుంది. కానీ నటనలో బిజీ కావడంతో డిగ్రీని మధ్యలోనే వదిలేసింది.

# 'పుష్ప 2' కి నో... 'వార్ 2' కి ఓకే!

శ్రీలీల కంటే ముందు బాలీవుడ్ ముద్దుగుమ్మతో ఈ ఐటెం సాంగ్ చేయించాలని నిర్మాతలు భావించారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప 2 సినిమాలో కిస్సిక్ ఐటెం సాంగ్‌ను శ్రీలీల చేసిన విషయం తెల్సిందే. శ్రీలీల కంటే ముందు బాలీవుడ్ ముద్దుగుమ్మతో ఈ ఐటెం సాంగ్ చేయించాలని నిర్మాతలు భావించారు. దర్శకుడు సైతం అదే అనుకున్నాడు. సాహో సినిమాలో నటించి తెలుగులోనూ మంచి పాపులారిటీ సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ శ్రద్ద కపూర్‌తో పుష్ప 2 లో ఐటెం సాంగ్ చేయించాలని భావించారు. ఆమెతో చర్చలు జరిపారు. కాని కొన్ని కారణాల వల్ల ఆమె నో చెప్పింది. దాంతో ఆ స్థానంలో శ్రీలీలను తీసుకు వచ్చారు. పుష్ప 2 లో శ్రీలీల కంటే శ్రద్ద కపూర్ నటించి ఉంటే బాగుండేది అనే అభిప్రాయంను ఇప్పటికీ చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. త్వరలోనే ది ప్యారడైజ్ నుంచి ఫ్యాన్స్‌కు ట్రీట్ పుష్ప 2 సినిమాను మిస్ చేసుకున్న శ్రద్ధ కపూర్ తాజాగా 'వార్ 2' సినిమాలో ఐటెం సాంగ్ చేసే అవకాశం దక్కించుకుందని తెలుస్తోంది. హృతిక్ రోషన్ హీరోగా ఎన్టీఆర్ కీలక పాత్రలో నటిస్తున్న వార్ 2 సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. త్వరలోనే సినిమా చివరి దశ షూటింగ్ ప్రారంభించబోతున్నారు. అందులో భాగంగా ఐటెం సాంగ్ చిత్రీకరణ



చేయబోతున్నారు. అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సినిమా కథకి మ్యాచ్ అయ్యే విధంగా సందర్భానుసారంగా ఒక ఐటెం సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నారు. ఆ ఐటెం సాంగ్‌లో శ్రద్ధా కపూర్‌ను నటింపజేసేందుకు గాను దర్శకుడు అయాన్ ముఖర్జీ సంప్రదింపులు జరుపుతున్నాడని తెలుస్తోంది. దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ నుంచి రాబోతున్న సినిమా 'వార్ 2'. ఈ ఏడాది ఆగస్టు 15న విడుదల కాబోతున్న వార్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. దేవర సినిమా భారీ వసూళు సొంతం చేసుకున్న నేపథ్యంలో ఈ సినిమాపైనా అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పైగా ఈ సినిమాను పక్కా కమర్షియల్ సినిమాగా మూడు నాలుగు పాటలు, అందులో ఒక ఐటెం సాంగ్‌తో పాటు ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో ఫైట్ ఇంకా సాంగ్ సైతం ఉంటుందని తెలుస్తుంది. అందుకే వార్ 2 పై బాలీవుడ్ వర్గాల వారితో పాటు టాలీవుడ్‌లోనూ అంచనాలు ఉన్నాయి. వార్ సినిమా సూపర్ హిట్ కావడంతో వార్ 2పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. గత ఏడాది స్త్రీ 2 సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. స్త్రీ 2 సినిమా దాదాపు రూ.850 కోట్లు రాబట్టిందని సమాచారం అందుతోంది. అందుకే వార్ 2 లో శ్రద్ధా కపూర్ ఐటెం సాంగ్ చేస్తే కచ్చితంగా సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే సినిమాలో ఆమెను ఐటెం సాంగ్‌లో నటింపజేసేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ విషయమై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఎన్టీఆర్ వార్ 2 తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో నటించబోతున్నాడు. ఈ నెలలోనే ఆ సినిమా పట్టాలెక్కబోతుంది. ఎన్టీఆర్ త్వరలోనే సినిమా షూట్‌లో జాయిన్ కాబోతున్నాడు.

# సినీ ఇండస్ట్రీకి దూరమవడానికి కారణమదే: అన్షు

ఆ తర్వాత చదువుల కోసం లండన్ వెళ్లిన అన్షు అక్కడే ఓ బిజినెస్ మ్యాన్ ను పెళ్లి చేసుకుని ఒక బాబు, పాపతో సెటిలైపోయింది. మన్మథుడు సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థానం సంపాదించుకున్న నటి అన్షు. మన్మథుడు తర్వాత అన్షు రాఘవేంద్ర అనే సినిమాతో పాటూ మిస్సమ్మ సినిమాలో గెస్ట్ రోల్ మాత్రమే చేసింది. ఆ తర్వాత చదువుల కోసం లండన్ వెళ్లిన అన్షు అక్కడే ఓ బిజినెస్ మ్యాన్ ను పెళ్లి చేసుకుని ఒక బాబు, పాపతో సెటిలైపోయింది. దాంతో సినిమాలకు దూరమైన అన్షు ఇప్పుడు మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత సందీప్ కిషన్ హీరోగా వస్తున్న మజాకా సినిమాలో కీలక పాత్రలో నటించింది. ఫిబ్రవరి 26న శివరాత్రి సందర్భంగా మజాకా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా అన్షు ఆ చిత్ర ప్రమోషన్స్ లో పలు ఇంటర్వ్యూలిస్తూ మీడియాతో మాట్లాడుతుంది. త్వరలోనే ది ప్యారడైజ్ నుంచి ఫ్యాన్స్ కు ట్రీట్ గతంలో తను సినిమాల్లో నటించినప్పుడు ఆమె వయసు 16 ఏళ్లని, అప్పుడు సినిమాలను కెరీర్ గా భావించకపోవడం వల్లే లండన్ కు వెళ్లి చదువుకున్నానని తెలిపిన అన్షు, ఒకవేళ తాను ఆ సినిమాలు 25 ఏళ్ల వయసులో చేసి ఉంటే మాత్రం కచ్చితంగా యాక్టింగ్ ను సీరియస్ గా తీసుకుని సినిమాల్లో కొనసాగేదాన్నని తెలిపింది. మన్మథుడు రీరిలీజ్ తనకెంతో స్పెషల్ అని, ఆ సినిమా రీరిలీజ్ సందర్భంగా తనను ఓ వీడియో బైట్ అడగటంతో వీడియో చేసి రిలీజ్ చేసినట్టు చెప్పిన అన్షు, ఆ సినిమా రీరిలీజ్ తర్వాత ఆడియన్స్ రెస్పాన్స్ చూసి ఇండియా రావాలనిపించి హైదరాబాద్‌కు వచ్చి కొన్ని పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నట్టు చెప్పింది. ఆ పాడ్‌కాస్ట్‌లు చూసి కొంతమంది తనను సంప్రదించి సినిమా అవకాశాలిచ్చినట్టు అన్షు వెల్లడించింది. మజాకా సినిమాలో నటించడానికి కారణం కథ నచ్చడమేనని,

## నివాస్ న్యూస్ సినిమా

# స్టన్నింగ్ లుక్‌లో ప్రణీత..



ఫ్యాషన్ వీక్ లో అసలైన గ్లామర్ ట్రీట్ తెలుగు ప్రేక్షకులకు ప్రణీత సుభాష గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. 'బావ' సినిమా ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ సుందరి, తన అందంతోనే కాదు, అద్భుతమైన నటనతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'అత్తారింటికి దారేది' చిత్రంలో సమంత తర్వాత స్పెషల్ పాత్ర పోషించిన ప్రణీత, తన క్యూట్ లుక్స్, ఎక్స్‌ప్రెషన్‌తో ఎంతగానో మెప్పించింది. ఆమె కెరీర్ ప్రారంభంలోనే వరుస అవకాశాలతో దూసుకెళ్లింది. ప్రణీత కెరీర్‌లో 'అత్తారింటికి దారేది', 'బ్రహ్మోత్సవం', 'సోగ్గాడే చిన్నినాయన', 'హలో గురు ప్రేమ కోసమే' వంటి చిత్రాలు తెలుగులో ఓ మంచి క్రేజ్ తెచ్చిపెట్టాయి. కాకపోతే, ఈ మధ్య కాలంలో ఆమె ఎక్కువగా తమిళ సినిమాల్లో కనిపించింది. కన్నడ చిత్రాలతో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, స్టార్ హీరోల సరసన నటించే అవకాశాలను అందిపుచ్చుకుంది. త్వరలోనే ది ప్యారడైజ్ నుంచి ఫ్యాన్స్ కు ట్రీట్ ఇటీవల ప్రణీత తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన తాజా ఫోటోషూట్, సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆమె దుబాయ్ ఫ్యాషన్ వీక్‌లో పాల్గొని మెరిసిపోతున్న ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. గ్లామరస్ గౌన్‌లో, మెరిసే డ్రెస్‌లో ఆమె లుక్ యాప్ట్‌గా అనిపిస్తోంది. సొగసైన మేకప్, స్టైలిష్ హేర్‌స్టైల్‌తో ప్రణీత ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచింది. ఆమె వేసుకున్న డ్రస్ లుక్, డిజైనింగ్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి తర్వాత ఆమె కెరీర్‌కు గ్యాప్ ఇచ్చినా, మళ్లీ రీ–ఎంట్రీ ఇస్తుందా? అన్న ప్రశ్న అభిమానుల్లో ఉంది. ప్రస్తుతం ఆమెకు కూతురు, కుమారుడు ఉన్నాడు. అయినప్పటికీ ప్రణీత తన గ్లామర్‌తో, స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.